ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 08-12.2025                                        సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సును కొద్దిసేపట్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభస్తారు.

2. రాష్ట్రంలోని సాంకఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అధునాతన వంటశాలలు ఏర్పాటు చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

3. రాష్ట్రంలో జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 415 సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి.

4. దేశవ్యాప్తంగా ఏడో రోజు కూడా ఇండిగో విమానాల సంక్షోభం కొనసాగుతుంది. ఈ రోజు శంషాబాద్ ఎయిర్ పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది.

---------------------

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు అట్టహాసంగా ప్రారంభం అయింది. మరి కొద్ది సేపటిలో గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ సదస్సును లాంఛనంగా ప్రారంభించనున్నారు. వివిధ కీలక రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి తన కీలకోపన్యాసంలో వివరించనున్నారు. హైదరాబాద్ సమీపంలోని ఫ్యూచర్ సిటీ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన

సదస్సు ప్రాంగణంలో ఏర్పాటయిన అంతరాతీయ సదస్సుపై మా ప్రతినిధి M S లక్ష్మి మరిన్ని వివరాలందిస్తున్నారు.

**వాయిస్ కాస్ట్ – ఎంఎస్ లక్ష్మి**

కాగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి, నోబెల్ గ్రహీతలు కైలాష్ సత్యార్థి, అభిజిత్ బెనర్జీ, డైరెక్టర్ ఆఫ్ ట్రంప్-మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ ప్రతినిధి ఎరిక్ స్వేడర్, కర్నాటక డిప్యూటీ సిఎం డీ కె శివ కుమార్, ప్రముఖ వ్యాపార వేత్త కిరణ్ మజుందార్ ఈ రోజు వివిధ సమావేశాల్లో పాల్గొంటారు.

**MSL**

-----------------------------

**ఎక్స్**

తెలంగాణ తనకు తోడుగా ఉన్నంతవరకు.. తన గొంతులో ఊపిరి ఉన్నంత వరకు.. 'తెలంగాణ రైజింగ్'కు తిరుగు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. 'నిన్నటివరకు ఒక లెక్క.. 'తెలంగాణ గ్లోబల్ సమిట్' తర్వాత మరో లెక్క' అని అన్నారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి నిన్న రాష్ట్ర ప్రజలందరికీ రెండేళ్ల ప్రజాపాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బలహీనవర్గాల వందేళ్ల ఆకాంక్షలను కుల లెక్కలతో కొత్త మలుపులు తిప్పామని, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశామని, స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై 'తెలంగాణ రైజింగ్' రీసౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధంచేశామని, భారతదేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశామని రేవంత్ రెడ్డి అన్నారు.

**జీఎస్**

-----------------------

**భద్రత**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు 4వేల 650 మందితో పోలీసుశాఖ భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. బందోబస్తు ప్రణాళికపై పోలీసు డైరెక్టర్ జనరల్ శివధర్‌రెడ్డి నిన్న రాత్రి ఒక ప్రకటన

విడుదల చేశారు. సమిట్ జరిగే ప్రాంతానికి ఈరోజు, రేపు ప్రతినిధులకు మాత్రమే అవకాశం ఉంటుంది. 10 నుంచి 13వ తేదీ వరకు సాధారణ ప్రజలు సందర్శించవచ్చని తెలిపారు. సమిట్ ప్రాంగణం, సమీప ప్రాంతాలు, మార్గాలను 18 సెక్టార్లుగా.. మూడు రింగులుగా విభజించి బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఏరియా డామినేషన్ కోసం ఆరు ప్లటూన్ల గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాలు, సమీప గ్రామాల్లోని ఆందోళనకారులపై నిఘా కోసం నాలుగు బృందాలుంటాయన్నారు. రాత్రిపూట చిత్రాలను రికార్డు చేసేలా 115 కెమెరాలు, అదనంగా వివిధ మార్గాల్లో పీటీజెడ్ కెమెరాలు, 10 డ్రోన్ బృందాలు ఉంటాయని వివరించారు.

**జీఎస్**

-------------------------------

**ఖర్గే**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ విజయవంతం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆకాంక్షించారు. ఈమేరకు నిన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. పార్లమెంటు సమావేశాలు, ముందస్తు షెడ్యూల్ పనుల వల్ల ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నట్లు ఖర్గే వెల్లడించారు.

**జీఎస్**

-------------------------

**అడ్లూరి**

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అధునాతన కిచెన్‌లను ఏర్పాటు చేస్తామని ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. షేక్‌పేట సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, పాఠశాలలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన మోడ్రన్ కిచెన్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఆధునిక రోటీ తయారీ, భోజనాలు సిద్ధం చేసే యంత్రాలను ఆవిష్కరించి వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాంఘిక సంక్షేమ

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాలయాల్లో ఎనిమిదో తరగతి నుంచే ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులకు ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు శిక్షణ ఇస్తామన్నారు.

**జీఎస్**

-----------------------

**వివేక్**

చెన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టనున్నట్లు రాష్ట్ర కార్మిక , మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు క్యాంపు ఆఫీసులో కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అన్ని పట్టణాలు, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు చెప్పారు.

**సౌండ్ బైట్...మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ - మంచిర్యాల**

---------------------------

**ఉత్సవాలు**

'ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించాలని సీఎస్ రామకృష్ణారావు నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో ఆవిష్కరించేందుకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

**జీఎస్**

--------------------------

**మెస్సీ**

ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన భారీ భద్రతతో ఉంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నెల 13న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో చీఫ్ మినిస్టర్-11, మెస్సీ-11 టీంల మధ్య ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్

నిర్వహించనున్న నేపథ్యంలో.. మెస్సీ బృందం నగరానికి వచ్చినప్పటి నుంచి తిరిగి స్వదేశానికి వెళ్లేంత వరకు భారీ భద్రత కల్పిస్తామని ఆయన వివరించారు. ఈ మేరకు ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో చేపట్టిన ఏర్పాట్లను నిన్న మంత్రి శ్రీధర్‌బాబు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

**జీఎస్**

-----------------------------

**పంచాయతీ**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. ఈనెల 14న జరగనున్న ఎన్నికల పోరులో సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు మొత్తం 91వేల 286 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. 4వేల 332 పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా.. అందులో 415 గ్రామాల్లోని సర్పంచి పదవులు ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచి పదవులకు నామినేషన్ వేసిన అభ్యర్థుల్లో 7వేల 584 మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. ఐదు గ్రామ పంచాయతీల్లో సర్పంచి పదవికి నామినేషన్లు దాఖలు కాలేదు. మిగతా 3వేల 912 గ్రామాల్లోని సర్పంచి పదవుల కోసం 13వేల 128 మంది పోటీపడుతున్నారు.

**జీఎస్**

--------------------------

**సిరిసిల్ల**

ఈనెల 11న జరగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల పోస్టల్ నోడల్ అధికారి లక్ష్మీరాజం చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ.....

**బైట్ - లక్ష్మీరాజం**

**పీటీసీ – సిరిసిల్ల**

----------------------------

**ఇండిగో**

ఇండిగోలో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు విమానాలు రద్దయ్యాయి. ఈరోజు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

**జీఎస్**

--------------------------------

**బాంబు**

శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే మూడు విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. కేరళలోని కన్నూర్ నుంచి వచ్చిన ఇండిగో ఎయిర్ లైన్స్, ఫ్రాంక్‌ఫర్ట్-హైదరాబాద్ లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్, లండన్-హైదరాబాద్ బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానాలకు ఈ బెదిరింపులు వచ్చాయి. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో వీటిని ల్యాండింగ్ చేయగా.. బాంబు స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ప్రయాణికులను సురక్షితంగా దింపి ఐసోలేషన్‌కు తరలించారు.

**జీఎస్**

------------------------

**జూపల్లి**

దక్షిణ భారతదేశంలో మహాయాన బౌద్ధానికి తెలంగాణ ప్రధాన కేంద్రంగా ఉందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిన్న ఆసియా, బౌద్ధ దేశాలు, విదేశీ రాయబారులతో మంత్రి సమావేశమై 'తెలంగాణ బౌద్ధ వారసత్వం, అంతర్జాతీయ పర్యాటక-సాంస్కృతిక భాగస్వామ్యాలు' అనే అంశంపై మాట్లాడారు. నాగార్జునకొండ, ఫణిగిరి, ధూలికట్ట, నేలకొండపల్లి, కోటిలింగాల వంటి బౌద్ధ కేంద్రాల ప్రాముఖ్యతను రాయబారులకు వివరించారు.

**జీఎస్**

----------------------------

**తుమ్మల**

బీఆర్ఎస్ హయాంలో వరి వేస్తే ఉరే అని రైతులను భయపెట్టిన వారే ఇప్పుడు బోనస్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయన నిన్న ఒక ప్రకటనలో బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. వాళ్ల ప్రకటనలు చూస్తుంటే భ్రమల నుంచి బయటకు రాలేదనిపిస్తోందన్నారు. గత రెండేళ్లలో లక్ష కోట్ల రూపాయలకు పైగా నిధులను రైతు సంక్షేమం కోసం ఖర్చు చేశామని, తొలి ఏడాదిలోనే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్‌ను అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

**జీఎస్**

--------------------

**చలి**

ఆసిఫాబాద్ జిల్లాలో వారం రోజులుగా క్రమంగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. నిన్న రాత్రి రికార్డు స్థాయిలో తిర్యానీ మండలంలోని గిన్నెదరిలో 6.6 డిగ్రీలు అత్యల్ప ఉష్ణోగ్రత నమోదయినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన మండలాల్లో కూడా 12 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రత నమోదయ్యిందని తెలిపారు. తీవ్రమైన ఈదురు గాలులు వీస్తుండడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

--------------------------

**చలి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా చలి తీవ్రత పెరిగింది. ఉదయం, పగటి వేళల్లో ఈదురు గాలులు, చలితో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉదయం పొగమంచు కమ్ముకుంటోంది. జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 10.9 డిగ్రీలు నమోదయ్యిందని అధికారులు తెలిపారు.

**పీటీసీ - సిరిసిల్ల**

------------------------------

**బ్లాక్ స్పాట్లు**

హైదరాబాద్-బెంగళూరు సెక్షన్ పరిధిలోని జాతీయ రహదారి-44 బ్లాక్‌స్పాట్లు (ప్రమాదకర ప్రదేశాల)పై జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ దృష్టి సారించింది. శంషాబాద్ దాటిన తర్వాత రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొత్తూరు నుంచి పుల్లూరు టోల్‌ప్లాజా వరకు మొత్తం 33 బ్లాక్‌స్పాట్‌లు ఉన్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ గుర్తించింది. ఈ రహదారి పరిధిలో ఏటా సగటున 220 మంది మృతి చెందుతున్నారు. మరో 620 మంది వరకు తీవ్రంగా, 1,400 మంది స్వల్పంగా గాయాల పాలవుతున్నారు.

**జీఎస్**

---------------------

**రైలు**

తిరుపతి-సాయినగర్ షిర్డీ మధ్య దక్షిణ మధ్య రైల్వే నూతనంగా ప్రవేశపెడుతున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును రేపు కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించనున్నారు.

**జీఎస్**

------------------------